**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.05.09.2018.**

# కార్ల అద్దాలు పగులగొట్టి దొంగతనం చేసిన కేసులో నిందితుడికి 3 నెలల జైలు శిక్ష

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.232/2018 సెక్షన్ 379 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన విజయవాడ పెనమలూరు మండలం యనమలకుదుకు చెందిన అబ్దుల్ హబీబ్ (20)పై ది.04.09.2018న 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితుడుకి 3 నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి పైన పేర్కొన్న నిందితుడు ది.21.4.18న రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో పటమట పోలీస్‌స్టేషన్ పరిధి ఆశోక్‌నగర్ రఘుగార్డెన్స్ వద్ద ఇంటి బయట పార్కింగ్ చేసిన కారు అద్దాలు పగులగొట్టి, కారులో ఉన్న టేపురికార్డర్ మరియు ఇతర వస్తువులు దొంగిలించడం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి తన ఇంటి బయట పార్కింగ్ చేసిన రెండు కార్ల అద్దాలు పగులగొట్టబడి, అందులో ఉన్న టేపు రికార్డరుతో పాటు ఇతర వస్తువులు దొంగతనానికి గురయ్యాయని యనమదల అమరేంద్రబాబు అనే వ్యక్తి పటమట పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా కార్ల అద్దాలు పగులగొట్టి దొంగతనానికి పాల్పడిన నిందితుడు అబ్దుల్ హబీబ్‌ను గుర్తించి అతన్ని ది.25.05.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నిందితుడైన నిమ్మల శివపై నేరం రుజువు కావడంతో 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని గారు ది.05.9.18న ఇతనికి 3 నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

-- xx --